జేఎన్టీయూలో లైబ్రరీ ఫెస్టివల్

హైదరాబాద్ సిటీ, వెలుగు: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా జేఎన్టీయూ వర్సిటీ లైబ్రరీలో 'లైబ్రరీ ఫెస్టివల్' నిర్వహించారు. ఈ సందర్భంగా యూసీఈఎస్టీహెచ్ కాలేజీ లైబ్రరీలో పుస్తక ప్రదర్శనను వీసీ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. డాక్టర్ కె. విజయ కుమార్ రెడ్డి, జేఎన్టీయూ హెచ్ రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, లైబ్రేరియన్లు డాక్టర్ రూప్ సింగ్ నాయక్, జె. ఉషా రాణి పాల్గొన్నారు.

పవర్ ఎలక్ట్రానిక్స్‌పై ప్రసంగం

కార్యక్రమంలో అతిథులు, నిర్వాహకులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్స్(ఐఈఈఈ), పవర్ అండ్ ఎనర్జీ సొసైటీ(పీఈఎస్) సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల ఎలక్ట్రికల్ విభాగంలో ప్రసంగం నిర్వహించారు. 'పవర్ ఎలక్ట్రానిక్స్ ఎట్ ఇట్స్ బెస్ట్ ఇన్ హై ఓల్టేజ్, హై పవర్ అప్లికేషన్స్' అంశంపై ప్రసంగం జరిగింది. సెన్ ఇంజినీరింగ్ సొల్యూషన్స్ సహ వ్యవస్థాపకుడు డాక్టర్ కల్యాణ్ కె. సేన్ మాట్లాడారు. ఆధునిక విద్యుత్ వ్యవస్థల్లో అధిక ఓల్టేజ్, అధిక శక్తి ప్రసారం, ఓల్టేజ్ నియంత్రణ ప్రాధాన్యతలను వివరించారు. పవర్ ఎలక్ట్రానిక్స్‌లో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐఈఈఈ హైదరాబాద్ విభాగం ప్రతినిధి నారాయణ, వివిధ సంస్థల ప్రతినిధులు మూర్తి, రాజగోపాల్, కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ కె. నాగసుజాత తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పురుషుల జట్టు ఎంపిక

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ హ్యాండ్‌బాల్ పురుషుల జట్టు ఎంపిక మంగళవారం జరిగింది. వివిధ కళాశాలల నుంచి హాజరైన విద్యార్థుల్లో ప్రతిభ చూపిన వారిని తుది జట్టుకు ఎంపిక చేశారు. ఈ నెల 17 నుంచి 21వరకు తమిళనాడులో జరగనున్న సౌత్‌జోన్ ఇంటర్ వర్సిటీ హ్యాండ్‌బాల్ పోటీల్లో ఈ జట్టు సభ్యులు పాల్గొంటారని అధికారులు వివరించారు. కార్యక్రమంలో క్రీడా కార్యదర్శి దిలీప్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్ బాల్ పురుషుల జట్టు ఎంపిక

బాలానగర్: జేఎన్‌టీయూహెచ్‌లో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్ బాల్ పురుషుల జట్టు ఎంపిక మంగళవారం నిర్వహించారు. ఎంపిక ప్రక్రియను సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ ఎన్.ఎస్. దిలీప్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చీఫ్ సెలక్టర్‌గా సీఎంఆర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ తోట మోహన్‌రావు వ్యవహరించారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 17 నుంచి 21వ తేదీ వరకు తమిళనాడులోని వీఐటీ, వెల్లూరులో నిర్వహించనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్ బాల్ చాంపియన్‌షిప్‌లో జేఎన్‌టీయూ తరఫున పాల్గొననున్నారు. కార్యక్రమంలో వివిధ కళాశాలల నుంచి క్రీడాకారులు, ఫిజికల్ డైరెక్టర్లు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైస్‌చాన్స్‌లర్ కిషన్‌కుమార్‌రెడ్డి

చదువే కాదు.. పాఠ్యేతర అంశాలూ కీలకమే

మొయినాబాద్, మార్చి 10(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల జీవితంలో కేవలం చదువే కాకుండా పాఠ్యేతర అంశాలు కూడా కీలకపాత్ర పోషిస్తాయని జేఎన్‌టీయూ-హైదరాబాద్ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం చిలుకూరులోని కేజీరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఇకార్యస్ అండ్ ఇన్విక్టా-2026 వేడుకలు ప్రారంభమయ్యాయి. హాజరైన ఆయన మాట్లాడుతూ.సాఫ్ట్‌స్కిల్స్‌తో పాటు పట్టుదలను పెంపొందిస్తాయని చెప్పారు. కళాశాల చైర్మన్ ఎల్లెన్‌కే.కృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ సాయి సతనారాయణరెడిలు విద్యారుల చొరవను అభినందించారు.

కేజీ రెడ్డి కళాశాలలో 'ఇకార్యస్-ఇన్విక్టా' ప్రారంభం

నవతెలంగాణ-మొయినాబాద్

మొయినాబాద్‌లోని కేజీరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో విద్యార్థి వ్యవహారాల విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వార్షిక సాంకేతిక, క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలు 'ఇకార్యస్ ఇన్విక్టా-2026 మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు మార్చి 10 నుంచి 13 వరకు నాలుగు రోజుల పాటు కొనసాగనున్నాయి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి జేఎన్‌టీయూహెచ్ ఉపకులపతి డా.టి. కిషన్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల చైర్మన్ ఎల్.ఎన్.కె. కృష్ణారెడ్డి గౌరవ అతిథిగా పాల్గొన్నారు. సాంప్రదాయ వస్త్రధారణ శోభతో ప్రజ్ఞలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. టి. కిషన్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సాంకేతిక, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించగలరని పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ ఎల్.ఎన్.కె.కృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ డా.సాయి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహద పడతాయని తెలిపారు. విద్యార్థి వ్యవహారాల విభాగం అధిపతి ఎం. రత్నచారి మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు వలు సాంకేతిక, క్రీడా, సాంస్కృతిక పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

విద్యార్థుల జీవితంలో పాఠ్యేతర అంశాలు కీలకం

మాట్లాడుతున్న వీసీ కిషన్ కుమార్‌రెడ్డి

మొయినాబాద్, న్యూస్‌టుడే: చదువుతో పాటు పాఠ్యేతర అంశాలు కూడా విద్యార్థుల జీవితంలో కీలకపాత్ర పోషిస్తాయని జేఎన్‌టీయూ హైదరాబాద్ వీసీ డాక్టర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మొయినాబాద్‌లోని కేజీరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ప్రారంభమైన 'ఐకరస్-ఇన్విక్టా-2026' వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ సాయి సత్యనారాయణ రెడ్డి, రత్నాచారి, విద్యార్థులు, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

పుస్తక పఠనం గొప్ప అలవాటు: వీసీ

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: పుస్తక పఠనం అనేది గొప్ప అలవాటని దాన్ని ప్రతి ఒక్కరూ

కేజీ రెడ్డి కాలేజీలో 'ఇకార్యస్', 'ఇన్విక్టా'

హైదరాబాద్ సిటీ, వెలుగు: మొయినాబాద్‌లోని కేజీ రెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో విద్యార్థి వ్యవహారాల విభాగం ఆధ్వర్యంలో 'ఇకార్యస్', 'ఇన్విక్టా' 2026 వార్షికోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. టెక్నికల్, స్పోర్ట్స్, కల్చరల్ ఈవెంట్స్‌తో మార్చి 13 వరకు కొనసాగనున్నాయి. జేఎన్‌టీయూహెచ్ వైస్ చాన్స్ లర్ డాక్టర్

విద్యుత్ వ్యవస్థల్లో పవర్ ఎలక్ట్రానిక్స్ కీలకం

- జేఎన్టీయూహెచ్‌లో ఐఈఈఈ విశిష్ట ఉపన్యాస కార్యక్రమం
- ఆధునిక విద్యుత్ ప్రసారంలో నూతన సాంకేతికతపై డాక్టర్ కల్యాణ్ కె. సేన్ ప్రసంగం
- పాల్గొన్న పరిశ్రమల ప్రతినిధులు, ప్రొఫెసర్లు, విద్యార్థులు

కూకట్‌పల్లి, నవధూమి ప్రతినిధి, మార్చి 10: ఆధునిక విద్యుత్ వ్యవస్థల్లో, ముఖ్యంగా హై వోల్టేజ్, హై పవర్ ట్రాన్స్‌మిషన్ విభాగాల్లో పవర్ ఎలక్ట్రానిక్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని ఐఈఈఈ పీఈఎస్ విశిష్ట అధ్యాపకుడు, సేన్ ఇంజినీరింగ్ సొల్యూషన్స్ సహ వ్యవస్థాపకుడు డాక్టర్ కల్యాణ్ కె. సేన్ పేర్కొన్నారు. జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ లోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ) విభాగంలో ఐఈఈఈ పవర్ అండ్ ఎనర్జీ సొసైటీ ఆధ్వర్యంలో 'పవర్ ఎలక్ట్రానిక్స్ ఎట్ ఇట్స్ బెస్ట్ ఇన్ హై వోల్టేజ్ అండ్ హై పవర్ అప్లికేషన్స్' అనే అంశంపై విశిష్ట ఉపన్యాస కార్యక్రమం విజయవంతంగా జరిగింది. సేన్ ఇంజినీరింగ్ సొల్యూషన్స్ సహ వ్యవస్థాపకుడు డాక్టర్ కల్యాణ్ కె. సేన్ సుప్రసిద్ధ పరిశ్రమల ప్రతినిధులు, ప్రొఫెసర్లు, విద్యార్థులకు సోపాహరంగా వివరించారు. ఈ ఉపన్యాస కార్యక్రమం అనంతరం పవర్ ఎలక్ట్రానిక్స్, స్మార్ట్ పవర్ గ్రిడ్ కంట్రోల్ టెక్నాలజీల

జేఎన్‌టీయూలో గ్రంథాలయ ఉత్సవం

హైదరాబాద్ సిటీ, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం జేఎన్‌టీయూ కళాశాలలో 'గ్రంథాలయ ఉత్సవం' నిర్వహించారు. మంగ

లైబ్రరీలో ఏర్ ... ంథాలయ

మార్ రెడ్డి ప్ర ... ఈ సంద

ఆయంలోని ... ల్లో ఏర్పాట

కోవాలని, పు

బోధనా సిబ్బ ... లో విద్యార్థి

ర్సిటీ లైబ్రరీని

విద్యార్థులకు

లను, పరిశోధ

అనుగుణంగా

...సీ కిషన్‌కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులు

... విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటే ... ఘురాం, సీఆర్‌సీ కాంప్లెక్స్ కోఆర్డినేటర్ ...ంగ్, డిప్యూటీ లైబ్రేరియన్ ఉషారాణి, ... ఆచార్యులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ హ్యాండ్‌బాల్ టోర్నీకి జేఎన్టీయూహెచ్ జట్టు ఎంపిక

- విజయవంతంగా ముగిసిన క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ
- ఈ నెల 17 నుంచి వీఐటీ వెల్లూరులో ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్‌షిప్
- పర్యవేక్షించిన స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రొఫెసర్ దిలీప్, డాక్టర్ అశోక్

కూకట్‌పల్లి, నవధూమి ప్రతినిధి, మార్చి 10: తమిళనాడులోని వెల్లూరులో జరగనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్‌బాల్ (పురుషుల) ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే జమహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్టీయూహెచ్) జట్టు ఎంపిక ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. మంగళవారం వర్సిటీ ప్రాంగణంలో ఈ ఎంపికలను క్రీడా సూత్రధారి ఉత్సాహంగా నిర్వహించారు. జేఎన్టీయూహెచ్ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రొఫెసర్ ఎన్.ఎస్. దిలీప్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నల్లగొండ అశోక్ నేతృత్వంలో ఈ జట్టు ఎంపికలు పారదర్శకంగా జరిగాయి. సీఎమ్మార్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ తోట మోహన్ రావు ఈ కార్యక్రమానికి చీఫ్ సెలెక్టర్‌గా వ్యవహరించారు. క్రీడాకారుల నైపుణ్యం, ఆటతీరు, శారీరక దారుఢ్యాన్ని నిశితంగా పరిశీలించిన అనంతరం.. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జేఎన్టీయూహెచ్ పురుషుల హ్యాండ్‌బాల్ జట్టుకు ఎంపిక ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 17వ తేదీ నుంచి 21వ తేదీ వరకు తమిళనాడులోని వీఐటీ వెల్లూరు వేదికగా జరగనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో జేఎన్టీయూహెచ్ తరఫున బరిలోకి దిగనున్నారని ప్రొఫెసర్ ఎన్.ఎస్. దిలీప్ వెల్లడించారు. యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా క్రీడాకారులకు ఆయన సూచించారు.

ఈ జట్టు ఎంపిక కార్యక్రమంలో జేఎన్టీయూహెచ్ పరిధిలోని వివిధ ...

పుస్తక ప్రదర్శనను సద్వినియోగం చేసుకోండి

- జేఎన్టీయూహెచ్‌లో ఘనంగా లైబ్రరీ ఫెస్టివల్
- ప్రారంభించిన వీసీ కిషన్ కుమార్ రెడ్డి
- విద్యార్థులు, పలితోధకులతో వసతులపై ఆరా
- యూసీఈఎస్‌టీహెచ్‌లోనూ ప్రారంభమైన బుక్ ఎగ్జిబిషన్

మాసాబ్‌ట్యాంక్, నవంబరు 10: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్టీయూహెచ్)లో లైబ్రరీ ఫెస్టివల్, భారీ పుస్తక ప్రదర్శన మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వర్సిటీ ప్రధాన గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను వైస్ ఛాన్సలర్ డాక్టర్ వీ. కిషన్ కుమార్ రెడ్డి మఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం వీసీ కిషన్ కుమార్ రెడ్డి, యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ రూపింగ్ నాయక్, ఇతర సిబ్బందితో కలసి గ్రంథాలయ ప్రాంగణాన్ని, అక్షర అందుబాటులో ఉన్న మనతులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం లైబ్రరీలో చదువుకుంటున్న విద్యార్థులు, పరిశోధక విద్యార్థులతో (రీసెర్చ్ స్కాలర్స్) ఆయన ముఖాముఖిగా మాట్లాడారు. లైబ్రరీ పనివేళలు ఎలా ఉన్నాయి, అక్షర కల్పిస్తున్న సౌకర్యాలు సమర్థవంతంగా ఉపయోగపడుతున్నాయా లేదా తదితర వివరాలను ఆరా తీసుకున్నారు.

పట్టిష్టతతో మాట్లాడాలి..

వర్సిటీ ప్రధాన లైబ్రరీతో పాటు జేఎన్టీయూహెచ్ పరిధిలోని యూసీఈఎస్‌టీహెచ్ కళాశాల లైబ్రరీలోనూ ఏర్పాటు చేసిన లైబ్రరీ ఫెస్టివల్, పుస్తక ప్రదర్శనను వీసీ కిషన్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. కళాశాల లైబ్రేరియన్ కె. ఉపేందర్, ఇతర సిబ్బందితో కలసి అక్షర సౌకర్యాలను పైతం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. క్యాంపస్‌లో విద్యాలయ చేసిన ఈ అరుదైన పుస్తక ప్రదర్శనను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివిధ పుస్తక ప్రచురణ సంస్థల ప్రతినిధులు ఇప్పటికి వచ్చినందున, వారితో నేరుగా మాట్లాడి అవసరమైన మాతన పుస్తకాలు, పరిశోధనా పత్రాల సమాచారాన్ని తెలుసుకోవాలని సూచించారు. ఈ లైబ్రరీ ఫెస్టివల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వర్సిటీ రెక్టర్ డాక్టర్ కె. విజయ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, డైరెక్టర్లు, వైస్ ఛాన్సిలర్, వివిధ విభాగాల అధిపతులు (హెచ్.ఓ.డీలు), లైబ్రరీ సిబ్బంది, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

నాలుగు రోజుల టెక్నికల్ ఫెస్ట్

ఫెస్ట్‌లో పాల్గొని ప్రసంగిస్తున్న వైస్ ఛాన్సలర్

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 10 (ఆంధ్రప్రభ) : నాలుగు రోజుల పాటు జరగనున్న బీఎన్ఆర్‌యుఎస్ టెక్నికల్ ఫెస్ట్, ఎన్ఎస్‌బీఎస్‌టీఎస్-స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఫెస్ట్‌ను జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ డా.టి.శివకుమార్‌రెడ్డి మంగళవారం కెజి.రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్..సంస్థలోని ఉత్సాహభరితమైన విద్యా వాతావరణం, విద్యార్థుల అవిశ్రాంత అభివృద్ధిలను ప్రశంసించారు. సాంకేతిక ఉత్సవాలు, క్రీడా కార్యకలాపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను ఆత్మవిశ్వాసం,స్వజనాత్మకత, సామాజిక బాధ్యత కలిగిన నిపుణులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. భవిష్యత్తుకు అవసరమైన జట్టు కృషి, నాయకత్వం, సమస్య పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఇటువంటి వేదికలలో చురుకుగా పాల్గొనాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ నాలుగు రోజుల వేడుకల్లో విద్యార్థులు తమ సాంకేతిక, స్వజనాత్మకత, క్రీడా నైపుణ్యాలు, కళాత్మక ప్రతిభను ప్రదర్శించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డా.కె.కృష్ణారెడ్డి, డా.సాయి సత్యనారాయణరెడ్డి, డా.ఎం.ఎస్.నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.